నేటి దినపత్రిక
సూర్య
ఆదివారం
11 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



## ఎంపి అభ్యర్థుల ఖరారుతో ... మొదలైన



# పల్నాటి యుద్ధం


- ❍బీసీ అభ్యర్థి అనిల్ రాకతో మారిన సీన్
- ❍సామాజిక వార్గాల వారీగా చూస్తే వైసిపి స్ట్రాంగ్
- ❍కృష్ణ దేవరాయలుకు కత్తిమీద సామేనంటోన్న వైనం
- ❍యాదవ సామాజిక ఓటర్లు 1.50 లక్షలు ఉన్నట్లు అంచనా
- ❍ఏడు నియోజకవర్గాలలో వైసిపి ఎమ్మెల్యేలే
- ❍పొత్తులో నర్సరావుపేట ఎంపి కావాలంటోన్న బీజేపి



నేటి దినపత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

పల్నాటి యుద్ధం మొదలు కానుంది.ప్రధాన పార్టీలకు సంబంధించిన ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్ధులు దాదాపుగా ఖరారు అయినట్లేనని తెలుస్తోంది.కాగా,అధిష్టానం ప్రకటనే తరువాయి ఎన్నికల కోడిపోరు మొదలు కానుంది.బ్రహ్మనాయుడు, నాయకులరాలు నాగమ్మ పేర్లతో పందె వేసుకునే పల్నాడు ప్రజలు గెలుపు..ఓటముల విషయంలో కూడా పందెం కాసుకుంటారు. పల్నాటి యుద్దంను తలపించే విధంగా పల్నాడులో ఎన్నికలు జరుగతాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. సిటింగ్ ఎంపి కృష్ణదేవరాలుకు మళ్ళీ నర్సరావుపేట సీటు ఇవ్వడానికి నిరాకరించిన నేపధ్యంలో కృష్ణదేవరాయలు తెలుగుదేశంలో చేరుతున్నట్లు ప్రచారం జరగటమేకాకుండా బుధవారం కృష్ణదేవరాయలు ఢిల్లీలో చంద్రబాబు కలవడంతో ఆయన దాదాపుగా టిడిపిలో చేరినట్లుగా భావిస్తున్నారు. అదే విధంగా నర్సరావుపేట టిక్కెట్ కూడా ఆయనకే ఇచ్చినట్లుగా టిడిపి నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలావుండగా, వైసిపి బిసీ అభ్యర్థిని రంగంలోకి దించాలన్న భావనతో వ్యూహాత్మకంగా మాజీ మంత్రి అనిల్ కుమర్ యాదవ్‌ను రంగంలోకి దించింది.మంచి మంచి వాగ్దాటి ఉన్న మాస్ ఫాలోయింగ్ ఉన్న నేత. వైసిపి అన్నీ కోనాలను పరిశీలించిన తర్వాతే అనిల్ కుమార్ యాదవ్‌ను రంగంలోకి తీసుకువచ్చింది. కాగా, 2024 ఎన్నికల కోసం చేసిన అనేక సర్వేల ప్రకారం పరిగణలోకి తీసుకున్న తర్వాతే బీసి అభ్యర్థిని రంగంలోకి తీసుకువచిఓష్తుంది. దీనికి తోడు నర్సరావుపేట పార్లమెంట్ చరిత్రలో ఇప్పటి వరకు బీసీ అభ్యర్థిని రంగంలోకి ఏ పార్టీ దించకపోవడంతో వైసిపి బీసీ అభ్మర్థికి కలిసి వచ్చే అంశంగా పేర్కొంటున్నారు.

నాలుగు అంశాలపైనే సర్వే: మిగతా 3 లో..



## నేటి నుంచి ఇంటర్మీడియట్
# ప్రాక్టికల్ పరీక్షలు

### పల్నాడు జిల్లాలో 76 పరీక్షా కేంద్రాలు

### 10,495 మంది సైన్స్ విద్యార్థులు

నరసరావుపేట మేజర్ న్యూస్

ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం పరీక్ష విధానంలో స్వల్ప మార్పులు చేసింది. దానికి అనుగుణంగానే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ ఏడాది నాన్ జంబ్లింగ్ విధానంలోనే పరీక్షలు మిగతా 3 లో..

# ఎమ్మెల్యే గోపిరెడ్డి
## ప్రభుత్వ భూములు ఆక్రమించారు

సాయి బాలాజీ వెంచర్ మటున 45 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెంచర్ వేసారు

డాక్టర్ చదలవాడ

నరసరావుపేట మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో వెంచర్ వేసి అమ్ముకున్నారని సర్వే నెంబర్లతో సహా మీడియాకు రిలీజ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరవింద్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూ ఆక్రమణల పై మీడియా సాక్షిగా నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసేలా నేను చేసిన ప్రతి ఒక్క ఆరోపణకు ఆధారాలు ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే భూ కుంభకోణం బయటపెడుతున్నానని తనపై అనేక కేసులు పెట్టారని వాపోయారు.ఎన్ని కుట్ర కేసులు పెట్టిన,కుతంత్రాలు పన్నిన భయపడేది లేదని గోపిరెడ్డి అవినీతిని బయటపెట్టి గద్దె దించడమే




తన అంతిమ లక్ష్యమని తెలిపారు.ఉప్పలపాడు రోడ్డులో సాయి బాలాజీ వెంచర్ మాటున గోపిరెడ్డి బినామి కాజావలి 45 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు.ఈ 45 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎన్ ఎస్ పి నీటి భూములు ఆరు ఎకరాలు,బండ్ల దారి తొమ్మిది ఎకరాల 50 సెంట్లు,కుంట పోరం బోకు భూమి ఆరు ఎకరాలు,మిగులు భూమి 14ఎకరాలు,కుమ్మరి,మంగలి,చాకలి ఇనాం భూములు 16ఎకరాలు మిగతా 3 లో..

## రెంటపాళ్లలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి రూరల్ మండలం, రెంటపాళ్ళ గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొమెర శ్రీను ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వారు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మి నారాయణ పార్టీ కండువా కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, మక్కపాటి రామచంద్ర రావు, దనేకుల సాంబయ్య, చెన్నమల్లు మోహన్ బాబు, అచ్చి శ్రీను, మారిశెట్టి రామ సైదులు, మక్కపాటి భాస్కర్, చన్నమల్లువెంకయ్య, ఓర్సు సత్యనారాయణ, మానుకొండ సాంబయ్య, కొదమల కోటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు సైన్స్ దృక్పథం ఎంతో అవసరం: ఎమ్మెల్సీ కే. ఎస్ లక్ష్మణరావు




యడ్లపాడు, మేజర్‌న్యూస్

జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) ఆధ్వర్యంలో 34వ చెకుముకి సైన్స్ సంబరాలు మండల కేంద్రమైన యడ్లపాడులో శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజున అతిథులు మాజీ ఎమ్మెల్సీలు డాక్టర్ ఎం గేయానంద్, కేఎస్ లక్ష్మణరావు జాతీయ, జేవీవీ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభోత్సవ సమావేశంలో ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ మానవ మనుగడకు సైన్స్ దృక్పథం ఎంతో అవసరమని, నేడు ప్రతిరంగాన సైన్స్ మిళితం కావడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు పి జగదీష్‌చంద్రారెడ్డి, బి శ్రీనివాసరావు ఏఎన్‌యూ ప్రొఫెసర్ ఏవీవీఎస్ స్వామి జేవీవీ ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, కార్యదర్శి సీహెచ్ జయప్రకాష్ అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలతో విద్యార్థులు ముఖాముఖి నిర్వహించారు. శ్రీహరి కోటనుంచి వచ్చిన వైజ్ఞానిక మొబైల్ బస్సును పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా చూశారు. కార్యక్రమంలో జేవీవీ పల్నాడుజిల్లా అధ్యక్షులు డాక్టర్ దార్ల బుజ్జిబాబు, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు సీహెచ్ సజన, ఎం వెంకటేశ్వరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జేవీవీ ఆల్‌ఇండియా సైన్స్ పీపుల్స్ నెట్‌వర్క్ సభ్యులు కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కేంద్రం



యడ్లపాడు,మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు మండలం లోని కొండవీడు లో జరుగుతున్న కొండవీడు ఫెస్ట్ -2024 లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగము సహకారం తో చైల్డ్ ఫండ్ ఇండియా స్వచ్ఛందసేవా సంస్థ , లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్ట్ ఆధ్వరం లో హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ను నిర్వహి ంచరు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ , జిల్లా ఫారెస్ట్ ఆఫీ సర్ రామచంద్ర రావు పాల్గొని అవగాహన కేంద్రం ను ప్రారం భించారు. ఈ కార్యక్రమం లో లింక్ వర్కర్స్ సిబ్బంది ప్రజలకు అవగా హన కలుగజేసి హెచ్ఐవి ఎయిడ్స్ పై, సుఖవ్యాధులుపై మరియు హెచ్ఐ వి తో ఉన్నవారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సమాచార కం పత్రా లు మరియు కండోమ్స్ ను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా DPM సయ్యద్ జానిభాషా, గుంటూరు జిల్లా DPM L. మధుసు ధన్ రావు, DRPM. వాసుదేవరావు, జోన్ -1 క్లస్టర్ లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

# గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చి 13వ వార్షికోత్సవ కార్యక్రమంలో: ఎమ్మెల్యే పిన్నెల్లి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చి 13వ వార్షికోత్సవ కార్యక్ర మంలో ప్రభుత్వ వైపు మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు దేవుడు ఎప్పుడూ అండగా ఉంటాడని ఇక్కడకు వచ్చిన వారంతా దేవుడి మీద దృఢమైన విశ్వాసంతో వచ్చారని మిమ్మల్ని ఎప్పుడూ అభివృద్ధి పథంలో ప్రభువు నడిపించాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద వర్గాలకు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుటకు ఎన్నో ప్రభుత్వ పథకాలు తీసుకువచ్చిందని, అర్హత ఉన్నవారు అంతా లబ్ది పొందారు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం ఎప్పుడు పేదల పార్టీగా ఉందని పేద ప్రజలను అభివృద్ధి చెందే విధంగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి జన్మదినం ఈ నెల 15వ తారీఖున ఉన్నం దున ముందుగానే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అనంతరం చర్చి పాస్టర్ అయిన దానియల్ ఫాస్టర్ అలాగే పల్నాడు జిల్లాలోని 50 సంఘాలకు చెందిన పాస్టర్లు ప్రార్థన నిర్వహించారు. ఈ ప్రార్థనలో ముఖ్యంగా 2024 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మునిసిపల్ చైర్మన్ చిన్న ఏసోబు పలనాడు జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు శెరెడ్డి గోపిరెడ్డి, మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, విశ్రాంత డి.ఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, డి.ఈ వెంకటసుబ్బయ్య, జేఈలు బాబు మియా, లక్ష్మీనారాయణ, యుగంధర్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, చర్చి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# గర్భిణీలకు న్యూట్రీషియన్ ఫుడ్ అందజేత




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి రూరల్, ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అబి .యాన్ లో వైద్య సేవలు పొందేందుకు గర్బిణీలు హెల్ప్ ఫౌండేషన్ -సత్తెనపల్లి వారు "అమ్మ కోసం" పేరుతో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ - బెంగళూర్, శివశక్తి ట్రస్ట్ తమిళనాడు,ఆరంభాకం వారి సహాయ సహకారంతో హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్య ంలో న్యూట్రీషియన్ ఫుడ్ అంద చేయడం జరి గింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కవిత మాట్లాడుతూ... సులువైన ప్రసవం జరగాలి అంటే తగినంత విశ్రాంతి, ధ్యానం, నడక వంటి వాటి ద్వారా మనసు ను ఎంత ప్రశాంతంగా ఉంచుకోగలిగితే పాపాయి అంత ఆరోగ్యంగా పుడతారని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు పాటించాలని, ప్రభుత్వ వైద్యశాల లోనే ప్రసవాలు కు ప్రాధాన్యత ఇవ్వాలని, సులువైన ప్రసవం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, దానివల్ల తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, డాక్టర్ ప్రదీప్, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు, ఆరోగ్య సిబ్బంది సీతారావమ్మ, వరలక్ష్మి, సంపూర్ణాదేవి, ఫౌండేషన్ సభ్యులు శ్రీలత, విజయ్, గర్బిణీలు పాల్గొన్నారు.

# బంగారపు తాళిబొట్టును వధువుకు అందజేసిన డాక్టర్ అశోక్ కుమార్





దాచేపల్లి, మేజర్‌న్యూస్

దాచేపల్లి మండలంలోని తంగెడ గ్రామంలో శని వారం కల్యాణ కానుకని చింతలపూడి శ్రీనివా సరావు ఆదేశాల మేరకు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అందించారు. చాట్ల కాశయ్య మరియమ్మ దంపతుల కుమార్తె హిమభారతి కి పెళ్లి కానుకని పురస్కరించుకొని బంగారపు తాళిబొట్టుతో పాటు పట్టుచీర, సారెను వధువు కి ఇచ్చి దీవించారు. కుల,మతాలు, పార్టీలకు అతీతంగా గురజాల నియోజకవర్గంలో ఆడబిడ్డల కు అండగా ఇస్తున్న కల్యాణ కానుకను ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ అశోక్ కుమార్ సూ చించారు. అనంతరం దాచేపల్లి మండలం గామా లపాడు గ్రామంలో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ తిరు పతమ్మ తల్లి, గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి డాక్టర్ అశోక్ కుమార్ హాజరై ప్రత్యే క పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ అశో క్ తో పాటు ట్రస్ట్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# అసమర్థ ముఖ్యమంత్రిని సాగనంపుదాం... రండి

### తెలుగుదేశం నాయకులు పిలుపు

7




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అత్యంత అవినీతికి, పక్షపాతానికి వాడికట్టి, ప్రతిపక్షాలపై విషం చిమ్ముతూ... రాష్ట్రానికి రాజదాని లేకుండా చేసి, మరొకసారి ప్రజలముందుకు వస్తున్న ఈ అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సాగనంపుదాం.... రండి అంటూ తెలుగుదేశం నాయకులు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణంలోని ప్రజా వేది కలో శనివారం వారు మాట్లాడుతూ... రాజకీయ బదిలీలు ఈ అసమర్థతకు పరాకాష్ట. రాష్ట్ర జలవనురుల శాఖమంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని, ప్రజలచేత తిరస్కారానికి గురై, రైతుల సాగునీటి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోని అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ లను పల్నాడు ప్రజలపై రుద్దాలను కోవటం భ్రమేనన్నారు. పల్నాడు జిల్లా ప్రజలు 2024 ఎన్నికల్లో వై.కా.పా అసమర్ధ ప్రభుత్వాన్ని సాగనంపటానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధులు ఆళ్ళ సాంబయ్య, పూజల వెంకట కోటయ్య, కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# ఎంపి అభ్యర్థులు ఖరారుతో..మొదలైన పల్నాటి యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపి అభ్యర్థులను రంగంలోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ఏ అంశాలపై టిడిపి, వైసిపి గెలుపు ఓటములను పరిగణలోకి తీసుకుంటే ఎవరు గెలుస్తారన్న విషయంపై చర్చ జరుగుతోంది. లీడర్‌షిప్, సామాజిక అంశం, నియోజక వర్గాలు, వ్యక్తి సామాజికంను పరిగణలోకి తీసుకుంటే లీడర్ షిప్ క్వాలిటీలో లావు కృష్ణదేవరాయలుకు మొగ్గు చూపు అవకాశం ఉంది. సిటింగ్ ఎంపి కావటంతో ఎంపి లావు పనితీరు ఏమిటో ఇక్కడి ౹జలకు తెలుసు. అలిల్ కుమార్ ఇక్కడి రావటం ఇదే ప్రథమం. ఇప్పటి వరకు పల్నాడు ప్రజలకు పరిచయంలేని వ్యక&ఇత కావడంలో లీడర్‌గా లావుకు అవకాశాలు ఉన్నాయి. ఇద్దరు సామాజిక వర్గాల పరంగా చూస్తే కమ్మ సామాజిక వర్గంకు చెందిన లావు కృష్ణదేవరాయలుకు వారి మద్దతు ఉంటుంది. కాసా రెడ్డి, సామాజిక వర్గం, వైసిపికి కంచుకోటగా ఉన్న ఎస్సీ,ఎస్టీ వర్గాల ఓట్లు పడే అవకాశం లేదు.వైసిపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ బీసీ సామాజిక వర్గంలో అందులో కూడా యాదవ కమ్యూనిటీ ఇక్కడ యాదవ కమ్యూనిటీ సుమారు 1.50 లక్షల ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో సుమారు 80 శాతం ఓట్లు అనిల్‌కు పడే అవకాశం ఉంది. దీంతో లావు కంటే అనిల్ కే 50 వేల ఓట్లు అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇదే కాకుండా తొలిసారిగా బీసీ సామాజికవర్గంకు ఎంపి టిక్కెట్ ఇచ్చిన నేపథ్యంలో ఆయనకే ఎక్కువగా బీసీ ఓటర్లు మొగ్గు చూపే అవకాశం ఉంది. మూడవ అంశాన్ని పరిశీలిస్తే ఎమ్మెల్యేల సీట్ల విషయంలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ నియోజకవర్గఆలు వైసిపి ఖాతాలోనే ఉన్నాయి. ప్రస్తు రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇద్దరికీ సమాన విజయావకాశాలు ఇచ్చినా , బీసీ సామాజిక ఓట్లు వైసిపికే అధికంగా పడతాయన్న భావనలో సుమారు 50 వేల మెజార్టీకీ అవకాశం ఉందని వైసిపి గణాంకాలు రచిస్తోంది.ఇక వ్యక్తిగతంగా లావుకు మంచి నేతగా గుర్తింపు ఉంది క్లీన్ లీడర్‌గా అన్నీ పార్టీల వారు అభిమానిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అనిల్ విషయానికి వస్తే ఈ ప్రాంతానికి అనిల్ కుమార్ క్రొ నేత. అయితే ఆయన పార్టీ కోసం ఏమైనా చేస్తారు. కార్యకర్తల కోసం ఎంత దూరమైనా ప్రయానిస్తాడన్న పేరు ఉంది. మాస్ లీడర్‌గా అనిల్ కుమార్ యాదవ్‌కు గుర్తింపు ఉంది. ఏదీ ఏమైనా నర్సరావుపేట యుద్ధం క్లాస్, మాస్ మధ్య జరుగుతోంది.

# గుత్తాధిపత్యంగా పాలించబట్టే ప్రజల తిరస్కరించారు

దాచేపల్లి,మేజర్‌న్యూస్

ప్రజాస్వామ్య వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకొని గుత్తాధిపత్యం చేయబట్టే ప్రజలు తిరస్కరించారన్న విషయాన్ని ఎరపతినేని గుర్తుంచుకోవాలని వైసీపీ నేతలు వ్యాఖ్యానించారు.శనివారం దాచేపల్లి వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి ఎమ్మెల్యే కావాలా.. కమిషన్ ఎమ్మెల్యే కావాలా... అని ఎరపతినేని వ్యాఖ్యానించటం సిగ్గుచేటు అన్నారు. అన్ని రంగాలలో కమిషన్ తీసుకున్న ఘనత యరపతినేనికే దక్కుతుందన్నారు. అవినీతి అక్రమాలు, అక్రమ మైనింగ్, పేకాటక క్లబ్బులు నడిపి కమీషన్లు తీసుకునే యరపతినేని కావాలా అనేది ప్రజలే నిర్ణయిస్తారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి రూ.3,471 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. రహదారుల నిర్మించి అదే అభివృద్ధిని భ్రమిస్తున్నారని వైసిపి నేతలు



వ్యాఖ్యానించారు. అభివృద్ధిపై చర్చ పెడితే చర్చకు రాలేదన్నారు. ఏం ప్రతిపక్ష నాయకుడు యరపతినేని , లోకేష్ అభివృద్ధిపై చర్చకు రమ్మంటే భయపడుతున్నారన్నారు. రెండుసార్లు నియోజకవర్గ ఎమ్మెల్యేగా చేసిన యరపతినేని తన జీవితంలో ఒక కాలేజీ గాని, ఒక హాస్పటల్ గాని, ఒక డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు గాని, మంచినీళ్లు గాని ఒక హైవే గాని కనీసం తేగలిగావా.. అని ప్రశ్నించారు. నువ్వా అభివృద్ధి గురించి మాట్లాడేది వ్యాఖ్యానించారు. ఈరోజు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి రూ.3,471 కోట్లతో గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు.ఏ గ్రామంలో ఎంత అభివృద్ధి చేసాము, సంక్షేమం పరంగా ప్రజలకి ఎంతలబ్ది ఇచ్చాం అనేది కూడా కరపత్రాలను ప్రజలకు పంచినటివంటి మొట్టమొదటి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆ ఘనత కాసు కుటుంబానికే దక్కుతుందిఅన్నారు.

విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ దాచేపల్లి పట్టణ అధ్యక్షుడు షేక్ సుభాని, వైఎస్సార్సీపీ పల్నాడుజిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ జాకీర్ హుస్సేన్, దాచేపల్లి నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సాంబయ్య, వైఎస్సార్సీపీ దాచేపల్లి కార్యాలయం అధికార ప్రతినిధి జంగాల సింగరయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రభుత్వ భూములు ఆక్రమించారు

(మొదటి పేజీ తరువాయి)

సాయి బాలాజీ వెంచర్ లో ప్రభుత్వ భూమి ఉందని వాటికి సంబంధించిన ఆర్ హెచ్ కాఫీ,ఆర్ ఎస్ ఆర్ పత్రాలను చూపించారు.సాయి బాలాజీ వెంచర్ లో దేవదాయ భూములను కూడా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని విమర్శించారు.సాయి బాలాజీ వెంచర్లో 45 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరం ఐదు కోట్ల చొప్పున అమ్ముకున్నారని ఆ భూమికి సంబంధించిన సర్వే నంబర్లు 175-210/ఏ ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవ్వలేదని,తను కబ్జా చేయలేదని గోపిరెడ్డి చెప్తున్నారు కదా ?. గోపిరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే నరసరావుపేటలో ఉన్న ప్రభుత్వ భూముల పై విచారణ జరిపించి ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూమి ఉందో చెప్పాలని అన్నారు.ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై నిజనిర్ధారణ కమిటీ వేసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో,ఎమ్మార్వో,ప్రతిపక్ష నాయకులను కమిటీ సభ్యులుగా విచారణకు జగన్ రెడ్డి ప్రభుత్వం నుంచి అనుమతిని గోపిరెడ్డి మంజూరు చేయించగలరా? అని అరవింద బాబు నిలదీశారు.గోపిరెడ్డి అవినీతి, అక్రమాలు రోజుకు ఒకటి చొప్పున బయట పెడతానని తెలియజేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,మైనార్టీ నాయకులు మీరావాలి,మాబు,రఫీ,బీసీ నాయకులు పుచ్చకాయల బసవేశ్వర రావు,కొక్కెర గంగాధర్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని ఇంటర్మీడియేట్ బోర్డు నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా 76 కేంద్రాలలో ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లాలో 10,495 మంది సైన్స్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వారిలో 1929మంది బైపీసీ విద్యార్థులు కాగా 8,566 మంది ఎంపీసీ విద్యార్థులు ఉన్నారు. ప్రయోగ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో మార్కులను ఓఎంఆర్ షీట్లో నమోదు చేయగా ఈఏడాది నుంచి ప్రయోగ పరీక్షల మార్కులను ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఒకసారి మార్కులను అప్ లోడ్ చేసిన తరువాత ఎట్టి పరిస్థితులలోనూ మార్పులు చేసేందుకు వీలులేకుండా సైట్ రూపొందించారు. మార్కుల నమోదు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సిఎస్లను ఆదేశించారు. ఇంటర్మీడియేట్ ప్రయోగ పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఎం. నీలావతిదేవి తెలిపారు.

## ఘనంగా లోయల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

వినుకొండ మేజర్‌న్యూస్:





పాత జ్ఞాపకాలతో 50 వసంతాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు"" వినుకొండ పట్టణం లోని లోయల హై స్కూల్ నందు రెండు రోజులు పాటు జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో మొదటిరోజు నిర్వహించినటువంటి గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, సభను ఉద్దేశించి ప్రసంగించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాజీశాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రసంగిస్తూ చదువు మనిషి జీవన గమనాన్ని మారుస్తుంది విద్యతో కలిగే ప్రయోజనాలను గుర్తించిన లోయల సంస్థ వెనుకబడిన ప్రాంతంలో చదువులమ్మ ఒడికి పునాది వేసిందని నాడే విశాలమైన ప్రాంగణంలో ఉన్నత పాఠశాల నిర్మించింది ఆ విద్య మందిరమే వేలాదిమందికి విజ్ఞానాన్ని పంచింది దేశం గర్వించే శాస్త్రవేత్తలు ఇంజనీర్లు డాక్టర్లు సాఫ్ట్ వేర్ కంపెనీల అధిపతులు వారితో పాటు రాష్ట్రంలోనే విద్యుత్ పాటు క్రీడలకు వినుకొండ లోయల ఉన్నత పాఠశాలకు పేరు ఉంది అన్నారు కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు మరియు అమెరికా కెనడా దేశ విదేశాల నుండి గత 50 సంవత్సరాలుగా పదో తరగతి అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు భారీ స్థాయిలో తరలివచ్చారు వివిధ స్కూల్ ఆవరణలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు క్లాసికల్ డాన్స్,విద్యార్థుల పిరమిడ్ ఆకారాలు పూర్వ విద్యార్థులను ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పిఈటిలు, పీడీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశం

వినుకొండ మేజర్‌న్యూస్:



దేశ ప్రజలందరు భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ ఐసిలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఏజెంట్లు కృషి చేయాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఏఓఐ) రాష్ట్ర అధ్యక్షులు టీ కోటేశ్వరావు అన్నారు. స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాల యంలో ఎల్ఐసి ఏఓఐ ఏజెంట్ల సర్వసభ్య సమావేశం సీనియర్ ఏజెంట్ ఎస్ కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థలో అనేక రకాల మార్పులు జరుగుతున్నాయని వాటి వల్ల సంస్థ ప్రయోజనాలు దెబ్బ తినడంతో పాటు ఏజెంట్ల కు అనేక రకాల ఇబ్బందులు రానున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక రకాల పన్నులతో ప్రభుత్వాలు పాలసీదారులను ఇబ్బంది పెడుతున్నాయని చెప్పారు.ఎల్ఐసి ఏఓఐ అభివృద్ధి చెందాలని ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో ముందుండాలని బ్రాంచి ఏబీఎమ్ వెంకటేష్ సూచించారు. అనంతరం ఏబీఎన్‌ను ఏజెంట్లు సత్కరించారు. సమావేశంలో బ్రాంచి ఏవో ఐ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, గల్లా సీతా రామయ్య, పి శ్రీనివాసరావు, ఆర్జే నరసింహారావు, జి నవీన్‌కుమార్, పి బ్రహ్మయ్య, ఏఐ రామ్మూర్తి, రాములురెడ్డిలు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎల్ఐసిఎఓఐ గౌరవ అధ్యక్షులుగా సన్నేగంటి కోటేశ్వ రరావు, అధ్యక్ష,కార్యదర్శులుగా బొంకూరి వెంకటేశ్వర్లు, అంబటి ఐరామ్మూర్తి, కోశాధికారిగా ఆర్జె నరసింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వీరితోపాటు మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

## ఆటోనగర్ పరిసరాల్లో గుర్తుతెలియని మృతదేహం

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల శివారు అటోనగర్ పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు శనివారం స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 55 సంవత్సరాలు పైగా వయసు కలిగిన వ్యక్తి అటో నగర్ వెళ్ళే దారి లో మృతి చెంది వున్నాడు. మృతునికి సంభందించి వివరాలు తెలియరాలేదు. అయితే మృతుడు నరసరావుపేట డిపోకు చెందిన బస్సు నకరికల్లు అడ్డరోడ్డు వద్ద ఎక్కి కొండమోడులో దిగినట్టు తెలుస్తుందన్నారు. శరీరం పైన తెలుపు కాఫీ రంగు కలిగిన గళ్ళ చొక్కా, బులుగు , తెలుపు రంగు లుంగీ ధరించి వున్నాడు. మృతుని ఆచూకీ తెలిసినవారు పిడుగురాళ్ల పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ



మాచర్ల, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని కంభంపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి దశరథ రామారావు 20 వ వర్ధంతి సందర్భంగా దశరథ రామారావు కుమారులు సోమ శేఖర్, శివ, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదూరి శివ, సోమశేఖర్ మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం కంభంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్. మేరీ ప్రశాంతి,మాజీ సర్పంచ్ ఆరికట్ల చంద్రశేఖర్ రెడ్డి,పాశం బుగ్గ మల్లారెడ్డి, కావూరి రామస్వామి, డి. ఫ్రాన్సిస్ కొనతం బ్రహ్మారెడ్డి, అన్నపురెడ్డి సంజీవ్ రెడ్డి, కిన్నెర రవి,కారుమంచి రాఘవేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నరసరావుపేట మేజర్ న్యూస్



నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ 9,89,000 విలువైన చెక్కులను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు. గత ప్రభుత్వాల కాలంలో సీఎంఆర్ఎఫ్ కింద ఎవరికి సాయం అందేది కాదన్నారు. మన ప్రభుత్వం ఏర్పడ్డాక నరసరావుపేట నియోజకవర్గంలో సుమారు 1 కోటి 50 లక్షల రూపాయల ప్రజలకు అందించడం జరిగినది..ప్రతీ పేదవానికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందు తుందన్నారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు మన పీవీ నరసింహారావు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

భారత మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావుని భారత దేశ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేయడం హర్షనీయమని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలుగు జాతి గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసి, భారతదేశ ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతలు పీవీని భారత దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నకు ఎంపిక చేయడం యావత్ తెలుగు ప్రజలు గర్వించదగిన సందర్భం అన్నారు. నవభారత భాగ్యరేఖను ఊర్ధ్వముఖ బాట పట్టించిన ఆర్థిక సంస్కరణల పితామహులు.. బహు భాష కోవిదులు.. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు పలు సంస్కరణలు రూపొందించిన చాణక్యులు...దేశ ఆర్థిక అసమానతలను తొలగించాలని కృషి చేసిన మహనీయులు, ఏకైక తెలుగు ప్రధాని నరసింహారావు అని కొనియాడారు. దేశీయంగా పరిశ్రమలు వేగంగా ఏర్పాటు చేసే విధంగా కీలకమైన యంత్రాలు, పరికరాలు, ముడి సరు గులు దిగుమతులకు లైసెన్స్ అనుమతి విధానాల్లో పీవీ ప్రభుత్వం అనూ హ్య మార్పులు తెచ్చింది. ఆయన సంస్కరణల ఫలితంగా ఉత్పత్తి రంగా నికి ఊతం లభించింది. దేశంలో పారిశ్రామిక అభివృద్ధి ఆస్కారం ఏర్ప డింది. ఇటువంటి ఎన్నో సంస్కరణలతో దేశ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం భారతం˜త్నకు ఎంపిక చేయడం పట్ల తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు... కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నట్లు కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు.

## త్వరలో టీడీపీ శంఖారావం: జీవి ఆంజనేయులు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం చేపట్టిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని తెలిపారు. యువ గళం పాదయాత్రలో లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలు దుర్మార్గాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయడం జరుగుతుంది అన్నారు. నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు, నిత్యవసరాల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించడం జరుగుతుందన్నారు. రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటన సాగుతుందన్నారు. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని నోట్ చేసుకోవడం జరుగుతుంది అన్నారు. బాబు హామీ- భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అరాచక జగన్ రెడ్డి పాలనలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా లోకేష్ బాబు భరోసా ఇవ్వటం జరిగింది అన్నారు. ఒక్కరోజు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని, కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ తో కలిసి తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## ఘనంగా మేరీమాత ఆలయ శంకుస్థాపన



యడ్లపాడు, మేజర్‌న్యూస్

మండలపరిధి లోని మైదవోలు లో నూతనంగా నిర్మించబోతున్న మేరీమాత ఆలయ శంకుస్థాపన కార్యక్రమ ము శనివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ పార్టీ నాయకులు మరియు సంఘస్తుల కోరిక మేరకు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం చర్చ్ ఫాదర్ K బాలసుభాష్ చంద్ర బోస్ , ఫాదర్ చిన్నయ్య , సెయింట్ ఆన్స్ HM సిస్టర్ ప్రీతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరి లక్ష్మయ్య , గౌరి హనుమంతరావు,దర్నాసి రవి, రాచమంటి చింతారావు ,బండ్ల సాంబయ్య , జంజనం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరంలో విజేతగా అనుగ్రహించు విఘ్నేశ్వరా!






రెంటచింతల, మేజర్‌న్యూస్

రానున్న సార్వత్రిక ఎన్నికల సమరంలో టీడీపీ అభ్యర్థిగా మాచర్ల నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్న నియోజకవర్గ ఇన్చార్జి జూల కంటి బ్రహ్మారెడ్డి మండలంలోని పాల్వాయి జం క్షన్లో గల వినాయకుని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం 20వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ అర్చ కులు గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమం,తదితర పూజ కార్యక్రమాల్లో బ్రహ్మారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయ ప్రదక్షిణలు చేశారు.విఘ్నాలు తొలగి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగి విజయం సాధించేలా అనుగ్రహించాలని స్వామివారిని అభ్యర్థించారు.ఎన్నికల శంఖారావాన్ని వినాయకుని సన్నిధి నుంచే ఆరంభిస్తున్నట్లు ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి ప్రకటించారు.ఆలయ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని పంచామృతాభిషేకాలు,కల్యాణం నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త పాశం లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పూజల లో తెదేపా నేత బ్రహ్మారెడ్డి వెంట టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ,వెనిగళ్ళ అప్పారావు, భరత్ చౌదరి, షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఈ నెల 14న నరసరావుపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకి వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపికైన బీసీ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారటే మాటపై నిలిచే వ్యక్తిని ఎన్నడు లేని విధంగా నరసరావుపేట పార్లమెంటు స్థానాన్ని బీసీకి కేటాయించడం గొప్ప విషయం అని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ అభ్యర్థి అనిల్ కుమార్ ని అత్యధి మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో నరసరావుపేట పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించిన వారు ముఖ్య మంత్రిగా చేసిన చరిత్ర నరసరావుపేటకు ఉందని అన్నారు నెల్లూరు నుండి మేకపాటి రాజమోహన్ రెడ్డి , నేదరమల్లి జనార్దన్ రెడ్డి ఎంపీ అభ్యర్థులుగా గెలిచారని అన్నారు. 14న పల్నాడు రోడ్లు గల బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు ఏడు నియోజకవర్గాలు ఉన్న ఆరుగురు ఎమ్మెల్యేలు ఒక ఇన్చార్జి అందరూ కలిసికట్టుగా పనిచేసుకొని ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు..మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు ఆయన చేసిన సంస్కరణలో భారత ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు మంచి వ్యక్తి పీవీ నరసింహారావు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఏపీ సైంటిస్ట్ అవార్డు గ్రహీత, ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ భవనారి సత్యనారాయణ,రిటైర్డ్ హెడ్మాస్టర్ బండి గోపాల కృష్ణ, విశిష్ట అతిథులుగా సీనియర్ ఉపాధ్యాయులు జ్ఞానేష్, విజయ సారథి,సత్యనారాయణ రాజు, రంగారావు,కొత్త రామకృష్ణ, మల్లికార్జున,గురు స్వామి, చల్లగుండ్ల శ్రీనివాసరావు, లక్ష్మణ్, నాలం ఏడుకొండలు, సీతారామయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా భవనారి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలని, పరీక్షలు ఉన్నాయని ఆందోళన గురికావద్దని, మానసిక ప్రశాంతతతో ఒత్తిడిని అధిగమించి పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు సమయం ఎంతో ముఖ్యమని, బాగా ప్రిపరేషన్ సాగించి మంచి మార్కులు సాధించి , తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు సినిమాలు, క్రికెట్, సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులను వివేకానంద పాఠశాల చేర్పించి తల్లిదండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు.డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్ మంచి వేడుకని ఏర్పాటు చేసి ,ఇంత మంది పెద్దలను ఇక్కడకు పిలవడం చాలా ఆనందంగాఉందని, వివేకానంద విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో రాణించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులలో సులభమైన తేలికైన సబ్జెక్టు మ్యాథమెటిక్స్ అని, మ్యాథమెటిక్స్ గురించి భయపడాల్సిన అవసరం లేదని, రాష్ట్ర, జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షలలో పాఠశాలలో విద్యార్థులు ఎన్నో ర్యాంకులు సాధించటం పాఠశాలకే గర్వకారణం అన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా సహజ పద్ధతిలో తరగతులు నిర్వహి స్తున్నామని, విద్యార్థుల సర్వతాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రుల ఆశయాల అనుగు ణంగా భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలు, నైతిక విలువలతో కూడిన విద్యా బోధన అందిస్తున్నామన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలోని కొండమోడు సమీపంలో భారత్ పెట్రోల్ బంకు వెనుక ఆటోనగర్ కి వెళ్లే దారిలో గుర్తుతెలియని మృతదేహంను పోలీసులు కనుగొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఊరు పేరు: తెలియదు, వయసు : సుమారు 55 - 60 సంవత్సరాలు ఉంటాయని, అతని జోబులోని టికెట్టు ద్వారా అతను నరసరావుపేట డిపోకు చెందిన బస్సులో నకరికల్లు అడ్డరోడ్డు వద్ద ఎక్కి కొండమూడులో దిగినట్టు తెలుస్తుంది. శరీరం పైన తెలుపు కాఫీ రంగు కలిగిన గళ్ళ చొక్కా , బులుగు , తెలుపు రంగు లుంగీ కలదనీ, ఇతనిని గుర్తు పట్టిన వాళ్ళ పిడుగురాళ్ల పోలీసులను సంప్రదించగలరని, సీఐ: 9440796236 ,ఎస్సై: 8099910446, మరిన్ని వివరాల కొరకు పైన తెలిపిన నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుపగలరు.





# వెన్నాదేవి గ్రామంలో.. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి మండలం, వెన్నాదేవి గ్రామంలో శనివారం రాత్రి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ, దివంగత నేత తెలుగుజాతి కీర్తిని నలుమూలల చాటిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేసి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు హారతులతో ఘన స్వాగతంపలికారు. జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని, ఇక మిగిలింది రోజులు మాత్రమే అని, వైఎస్ఆర్సిపి దురాగతాలకు ప్రజా కోర్ట్ లో శిక్ష పడే సమయం ఆసన్నమైందని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, గుంటూరు నగరం మాజీ మేయర్ కన్నా నాగరాజు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనా దేవి, ఆళ్ల సాంబయ్య, పల్లె మార్క రాజు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, దరువూరి నాగేశ్వరరావు, గౌరెపాటి సుశీల, రాంబో బుడే, గురజాల నాగ మల్లేశ్వరి, బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, వెనిగండ్ల వేలాద్రి, కిలారి వేణు, కిలారి శ్రీను, పచ్చ సుధీర్, పాలడుగు కోటేశ్వరరావు, తోటకూర అనిల్, వెనిగండ్ల వెంకయ్య, కోటపాటి కనకయ్య, ముంద్ర శ్రీనివాసరావు, మాధవ్, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.





## జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాథమే 'శంఖారావం'

**– మాజీ ఎమ్మెల్యే యరపతినేని**



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

ఫిబ్రవరి 10 ౦ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాథమే 'శంఖారావం' అని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రానున్న 40–50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని యరపతినేని తెలిపారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని, శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. శంఖారావం ద్వారా "బాబు హామీ–భవిష్యత్తుకు హామీ" కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతామన్నారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో అడ్డంకులు ఎదురయ్యాయి. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ పై తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వెంకటరమణ

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 3వ వార్డులో టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు పరుచూరి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ప్రచారంలో భాగంగా స్థానిక మహిళలతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లి భవిష్యత్తు గ్యారెంటీ యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. మహిళ,రైతు,యువత,వెనుకబడి న తరగతుల సాధికారత,బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించిన తొలి ఏజెండా మ్యానిఫెస్టో గురించి, ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్తుకు గ్యారెంటీ లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా,నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన



రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు కృషి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తుకు గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలంటే నమోదు చేయించుకోవాలని సూచించారు. టీడీపీ మహాశక్తి పథకం మహిళలు భవిష్యత్తులో దేశంలోనే అన్ని పార్టీలు మహాశక్తి పథకం చుట్టూ తిరుగుతారన్నారు. దీపం పథకంతో మహిళలకు మూడు సిలిండర్లు,తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, గర్భిణీలు, బాలింతలకు ఉపశకాహారం, పెళ్ళి కానుక,బాలికలకు సైకిళ్లు ఇలా అనేక కార్యక్రమాలు గర్భిణీలు,బాలింతలకు పోషకాహారం,సామూహిక సీమంతాలు,ఇలా అనేక కార్యక్రమాలు టీడీపీ నిర్వహించిం దన్నారు. మహాశక్తి పథకం పేరుతో అదనంగా మరో సిలిండర్ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటరమణ, కొంక రాధ,బూత్ కన్వీనర్ జనగాం గురువర్ధన్,టీడీపీ మాజీ ఎంపీటీసీ యరగాని వెంకటే శ్వర్లు, బడిగుంచల సాంబశివ రావు,యరగాని శ్రీనివాసరావు, యరగాని విశాలాక్షి, యరగాని రవి,యరగాని సైదమ్మ,ఉసిరికాయల ఆదినారాయణ,వర్ణం నాంచారమ్మ, జనగాం అనంతలక్ష్మి, పొన్నం విజయ్, యరగాని అంకారావు పాల్గొన్నారు.

# నేడు గురజాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

గురజాల, మేజర్‌న్యూస్

పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ లో నవులూరి బ్రహ్మ మరియు టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు నవులూరి బ్రహ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్, ఆర్థోపెటిక్, యూరాలజీ, జనరల్ మెడిసిన్, ప్రసూతి స్త్రీల వ్యాధి, గుండె పరీక్షలు, ఊపిరితిత్తుల, కంటి వైద్యం, డెంటల్, చర్మ వ్యాధి వైద్య నిపుణులు మొత్తం పదిమంది డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి వైద్య శిబిరం మొదలవుతుందని కావున మండల, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

**1. ఆధునిక కుటుంబంలో నిధులు**
ఎ. త్వరత్వరగా అధికమవుతున్నాయి
బి. వృద్ధి చెందుచున్నది (పెరుగుచున్నవి)
సి. తగ్గుచున్నవి డి. రెట్టింపు అవుతున్నాయి.

**2. ఒక నాగరికతకు సంబంధించిన వ్యక్తులు ఇతర సంస్కృతులకు సంబంధించిన విలువలను ప్రమాణాలను తమ సంస్కృతిలో కలుపుకునే ప్రక్రియను ఈ విధంగా పిలుస్తారు?**
ఎ. సంస్కృతీకరణం బి. విలీనీకరణం
సి. సర్దుబాటు డి. వైమనస్యత

**3. వెబర్ అవగాహనలో శక్తి, అధికారం రెండింటినీ బంధించేది ఏది?**
ఎ. న్యాయబద్ధం బి. ఉద్యోగిస్వామ్యము
సి.న్యాయబద్ధత , ఉద్యోగస్వామ్యము రెండూనూ
డి. పై వాటిలో ఏదియును కాదు.

**4. ఈ క్రింది వాటిలో వేటి ప్రకారము అంతస్తు సమూహాలు స్థిరీకరింపబడవు?**
ఎ. నివాసగృహాల రకాలు
బి. ఆహారపు అలవాట్లు సి. వినోద కార్యక్రమాలు
డి. సంపదను ఆర్జించుట

**5. భాష అనేది దీనిమొక్క ఉత్పాదకత**
ఎ. సంస్కృతి బి. జైవిక వారసత్వము
సి. ప్రతిభ, సామర్ధ్యము డి. నాగరికత

**6. ఈ క్రింది వాటిలో ఏది సాంఘికీకరణ సాధనం కాదు?**
ఎ. కుటుంబం బి. సమ సమూహం (పీర్ గ్రూప్)
సి. పాఠశాల డి. న్యాయవ్యవస్థ

**7. వృద్ధాప్యము అనేది దీనికి ఉదాహరణ**
ఎ. సాధించిన అంతస్థు బి. ఆపాదిత అంతస్థు
సి. క్షీణీకృత అంతస్థు డి. పైవాటిలో ఏదీ కాదు

**8. ఈ క్రింది వాటిలో సంస్థ ఏది?**
ఎ. కుటుంబం బి. రాజ్యము
సి. మతము డి. పైవన్నీయు

**9. విశ్వజనీన ప్రకార్యవాదం అనే భావనను ప్రతిపాదించిన సమాజ శాస్త్రవేత్త క్రింది వారిలో ఎవరు?**
ఎ. మలినోవ్ స్కీ బి. రాడ్ క్లిఫ్ బ్రౌన్
సి. ఆర్.కె. మర్టన్ డి. ఎమైల్ దుర్ఖీమ్

**10. జజ్మాని వ్యవస్థలోని వస్తువులు లేదా సేవల వినిమయం అనేది దీని ప్రకారం జరుగుతుంది.**
ఎ. చట్టం బి. సంప్రదాయం
సి. వస్తువుల విలువ డి. పైవాటిలో ఏదీ కాదు

**11. మనమేమిటో అది మన సంస్కృతి, మనం ఏమి కలిగియున్నామో అది మన నాగరికత అని చెప్పినది ఎవరు?**
ఎ. ఆల్ఫ్రెడ్ ఘట్జ్ బి. ఆర్.కె. మెర్టన్
సి. మెకైవర్ డి. మాక్స్ వెబర్

**12. పితృవంశీయ సమాజంలో తల్లియొక్క సోదరుడు అతి ప్రధానమైన, ఆచారబద్ధమైన సామాజిక పాత్రను పోషించే సూత్రాన్ని ఈ విధంగా అంటారు?**
ఎ. రక్త బంధుత్వము
బి. వైవాహిక బంధుత్వము
సి. పూరక సంబంధాలు
డి. పరిహాస సంబంధం

**13. సజాతీయ బంధుత్వ వ్యవస్థ అనేది**
ఎ. ఏకవంశానుక్రమము
బి. ద్విపార్శ్వ వంశానుక్రమము
సి. బహుపార్శ్వ వంశానుక్రమము
డి. ఉభయ వంశానుక్రమము

**14. ఈ క్రింది వాటిలో ఏది ఆధునిక కుటుంబం యొక్క లక్షణం కాదు?**
ఎ. ఆర్థిక స్వతంత్ర్యం
బి. మతపరమైన నియంత్రణ క్షీణత
సి. స్త్రీలకు అధిక స్వేచ్ఛ
డి. పెరిగిన ధార్మికపరమైన, మతపరమైన భావన


**15. ఈ క్రింది వాటిలో ఏది సమిష్టి కుటుంబం యొక్క లక్షణం**
ఎ. ఉమ్మడి ఆస్తి బి. ఒకే మతం
సి. ఒకేరకమైన వృత్తి
డి. పరిమాణంలో చిన్నగా ఉండడం

**16. ఒక వ్యక్తి చనిపోయినపుడు, అతని స్థిర, చరాస్తులు ఒకరి నుండి మరొక వ్యక్తికి బదిలీ చేయడానికి ఉపయోగించే పద్ధతులను ఈ విధంగా అంటారు?**
ఎ. వారసత్వం బి. దత్తత
సి. ఆస్తి బదిలీ డి. స్థిరాస్తి బదిలీ

**17. ఒక పురుషుడు ఒకరి కంటే ఎక్కువ మంది అక్కా చెల్లెలను వివాహమాడినట్లయితే దానిని ఈ విధంగా పిలుస్తారు?**
ఎ. దేవర న్యాయము బి. అనులోమ వివాహం
సి. భార్యభగినీ న్యాయ బహుభార్యత్వం
డి. పై వాటిలో ఏదియును కాదు.

**18. స్త్రీ కంటే పురుషుడు ఎక్కువ బలవంతుడు అనే భావన ఒక**
ఎ. నమ్మకము బి. ప్రమాణము
సి. విలువ డి. విధి నిషేధము

**19. మానవ సమాజానికి భాష ప్రధానమైనది ఎందుకనగా?**
ఎ. అది మానవుడు కనుగొన్న నవకల్పన
బి. ఆది సాంఘిక సంబంధాలను సులువు చేస్తుంది
సి. అది మానవుడి అభివ్యక్తి అవసరాన్ని సులువుగా నెరవేరుస్తుంది.
డి. అది ఆటవిక మానవుణ్ణి ఒక మహోన్నత ప్రాణిగా రూపొందించింది.




Group-II Previous Questions

**జవాబులు :**
1)సి 2)బి 3)ఎ 4) ఎ
5) ఎ 6)డి 7)బి 8)డి
9)ఎ 10)బి 11)సి 12)ఎ
13)బి 14)డి 15)డి 16)ఎ
17)సి 18)ఎ 19)బి



Pradeep Kumar

# BITSAT-2024


**దేశంలో ఇంజినీరింగ్,సైన్స్ కోర్సులనందించే ప్రతిష్టాత్మక రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న 'బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డ సైన్స్(బిట్స్)'- బిట్‌శాట్ (బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అడ్మిషన్ టెస్ట్)-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వివరాలు..**

బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్- బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అడ్మిషన్ టెస్ట్ -2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. BITSAT 2024 ప్రవేశ పరీక్ష ద్వారా ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ప్రోగ్రాంలలో ప్రవేశాలు కల్పిస్తారు. హైదరాబాద్ క్యాంపస్, పిలానీ క్యాంపస్, కేకే బిర్లా గోవా క్యాంపస్‌లలో ప్రవేశాలు పొందవచ్చు. బీఈ, బీటెక్, బీఫార్మసీ, ఎంఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లు ఉంటాయి. ఎమ్మెస్సీ ప్రోగ్రాంలో ప్రవేశం పొందిన అభ్యర్థులు మొదటి సంవత్సరం తర్వాత ఇంజినీరింగ్ డ్యూయల్ డిగ్రీలో ప్రవేశించే అవకాశం ఉంటుంది.

**బిట్స్ పిలానీ- పిలానీ క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మాన్యుఫ్యాక్చరింగ్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**బీఫార్మసీ**
**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.
**ఎంఎస్సీ:** జనరల్ స్టడీస్.

**బిట్స్ పిలానీ- కేకే బిర్లా గోవా క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

**బిట్స్ పిలానీ - హైదరాబాద్ క్యాంపస్:**
**బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్.
**బీఫార్మసీ**




**ఎంఎస్సీ:** బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

**ముఖ్య సమాచారం :**
**అర్హత:** 75 శాతం మార్కులతో (గ్రూపు సబ్జెక్టుల్లో ఒక్కోదానిలో కనీసం 60 శాతం మార్కులు) ఇంటర్మీడియట్/ 12వ తరగతి (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్/బయాలజీ) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:**
బిట్‌శాట్-2024 టెస్టు స్కోర్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**పరీక్ష విధానం:**
- బిట్‌శాట్-2024 ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు.
- నాలుగు విభాగాలలో పరీక్ష ఉంటుంది. 130 ప్రశ్నలు మొత్తం 390 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నెగిటివ్ మర్కులుంటాయి.
- బిట్‌శాట్-2024 టెస్టు రెండు సెషన్లలో నిర్వహిస్తారు.
- అభ్యర్థులు రెండు సెషన్లు రాయొచ్చు. రెండింటిలో బెస్ట్ స్కోరునే పరిగణనలోకి తీసుకుంటారు.

**దరఖాస్తు ఫీజు:**
- సెషన్-1, 2 పరీక్షలకు రూ.5400 (పురుషులకు).. రూ.4400 (మహిళలకు)గా నిర్ణయించారు. సెషన్-1కు ఒకసారి హాజరు కావాలను కుంటే రూ. 2900 (మహిళా అభ్యర్థులు), రూ. 3400 (పురుష అభ్యర్థులు) ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రెండోసారి (సెషన్ 2లో) హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే పురుష అభ్యర్థులకు రూ.2000, మహిళా అభ్యర్థులకు రూ.1500 అదనపు ఫీజు చెల్లించాలి. సెషన్ 2కు మాత్రమే హాజరు కావాలనుకుంటే రూ. 2900 (మహిళా అభ్యర్థికి), రూ.3400 (పురుష అభ్యర్థికి) ఫీజు చెల్లించాలి.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**
- హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం.

**ముఖ్యమైన తేదీలు :**
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఏప్రిల్ 11, 2024.
**దరఖాస్తుల సవరణ తేదీలు:** ఏప్రిల్ 15 నుంచి 19 వరకు అవకాశం కల్పించారు.
**బిట్‌శాట్ ఆన్‌లైన్ టెస్ట్ సెషన్-1:** మే 21 నుంచి మే 26 వరకు నిర్వహిస్తారు.
**బిట్‌శాట్ ఆన్‌లైన్ టెస్ట్ సెషన్-2:** మే 22 నుంచి మే 26 వరకు నిర్వహిస్తారు.
పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.bitsadmission.com/

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ


## APPSC గ్రూప్-1, 2 JL, DL

1. కేంద్ర ప్రణాళికా సంఘమును ఎప్పుడు ఏర్పాటు చేసారు?
జ. 1950 జనవరి
2. నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ముఖ్యమైన నినాదం ఏది?
జ. గరీభీ హఠావో
3. బ్యాంకుల జాతీయీకరణ, రాజాభరణాల రద్దు ఎవరి కాలంలో జరిగింది?
జ. శ్రీమతి ఇందిరాగాంధీ
4. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశం మొత్తం మీద నూతనంగా జరిగిన పరిణామం ఏది?
జ. ఆర్థిక సంస్కరణలు
5. 1983లో నిమ్న జాతుల అభివృద్ధికై 15 సూత్రాల ప్రగతి పథం ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశ పెట్టబడినది?
జ. ఆరవ ప్రణాళిక
6. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సంస్థను ఏ సంవత్సరంలో స్థాపించడం జరిగింది?
జ. 1974
7. ప్రణాళికల రూపకల్పనలో ముఖ్యపాత్ర వహించేవి?
జ. జిడిపి, జిఎస్‌డిపి
8. జిల్లాస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామిక వేత్తలకు సహాయపడుటకు జిల్లా పరిశ్రమ కేంద్రాలను ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ. 1978
9. బహుళరాష్ట్ర సహకార సంస్థల చట్టం క్రింద రాష్ట్రంలో 01-07-1949 అప్పట్లో హైదరాబాదులో స్థాపించిన సంస్థ ఏది?
జ. హెచ్‌ఏసిఏ (హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్)
10. సహకార మార్కెటింగ్ సొసైటీలకు అగ్రగామి సంస్థ అయిన 'ఎపి మార్క్‌ఫెడ్' ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ. 1957
11. ఏ తీర ప్రాంతంలో రివర్ వ్యాలీ ప్రాజెక్టులో భూ సంస్కరణ పథకం చేపట్టబడినది?
జ. మాచ్‌కందు/సీలేరు (విశాఖపట్నం)
12. మానవ వనరులపై చేసే పెట్టుబడిని ఏమంటారు?
జ. మానవ మూలధనం
13. భూమిపై పుట్టే ప్రతి బిడ్డా అభివృద్ధికి కారకుడు అవుతాడు అని పేర్కొన్నది ఎవరు?
జ. ఎడ్విన్ కానన్
14. ఒక వస్తువును ఇచ్చి దానికి బదులుగా కావలసిన మరొక వస్తువును పొందటాన్ని ఏమంటారు?
జ. వినిమయ పద్ధతి (బార్టర్ సిస్టమ్)
15. మణీ అనే పదం ఏ లాటిన్ భాష నుండి పుట్టింది?
జ. మానెటా
16. ద్రవ్యాన్ని యంత్రశాస్త్రంలో 'చక్రం', విజ్ఞానశాస్త్రంలో 'నిప్పు', రాజనీతి శాస్త్రంలో 'ఓటు', అర్థశాస్త్రంలో 'ద్రవ్యం' అని వర్ణించినది ఎవరు?
జ. క్రౌథర్
17. ద్రవ్యం తాత్కాలిక కొనుగోలు శక్తి నిలయం అన్నదెవరు?
జ. మిల్టన్ ఫ్రీడ్‌మన్
18. లోహద్రవ్యం ఎన్ని రకాలు?
జ. మూడు రకాలు
19. కాగితపు ద్రవ్యమును మొదట ఏ దేశంలో ప్రారంభించారు?
జ. చైనా
20. నూటికి నూరుశాతం లోహాన్ని నిల్వగా ఉంచి జారీచేయు ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ప్రాతినిధ్య కాగితపు ద్రవ్యం
21. జారీ చేసిన కాగితపు ద్రవ్యాన్ని బంగారం లేదా వెండిలోకి మార్చుటకు వీలుండే ఆ ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. పరివర్తనీయ కాగితపు ద్రవ్యం
22. ద్రవ్యాన్ని కొంత పరిమితికి లోబడిమాత్రమే ఆమోదించే ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. పరిమిత చట్టబద్ధ ద్రవ్యం
23. చట్టం ప్రమేయం లేకుండా ఇష్టాన్ని బట్టి కొన్నింటిని ద్రవ్యంగా అంగీకరించేదాన్ని ఏమంటారు?
జ. ఐచ్ఛిక ద్రవ్యం
24. జమా ఖర్చుల లెక్కలను ఏ ద్రవ్య యూనిట్ రూపంలో రాస్తారో ఆ ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ఆవర్జా ద్రవ్యం
25. మనదేశంలో అత్యవసర పరిస్థితులలో జారీచేసే ద్రవ్యాన్ని ఏమంటారు?
జ. ఫియేట్ ద్రవ్యం
26. ద్రవ్య వినిమయ మాధ్యమానికి ప్రాధాన్యత వహించింది ఎవరు?
జ. ఫిషర్
27. ద్రవ్యం విధులను ప్రాథమిక విధులు, గౌణ విధులు, అనుషంగిక విధులుగా వర్గీకరించింది ఎవరు?
జ. కీన్లే
28. చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమివేయును అని చెప్పినది ఎవరు?
జ. గ్రేషమ్
29. క్రీ.పూ. 600లోనే బాబిలోన్ దేశంలో బ్యాంకులు బ్యాంకు పత్రాలు ఉండేవని పేర్కొన్న ఫ్రెంచ్ రచయిత ఎవరు?
జ. రెవిల్ ఫౌట్
30. అతిప్రాచీనమైన బ్యాంక్ ఆఫ్ వెనిస్ వాణిజ్య బ్యాంకును ఎప్పుడు స్థాపించారు?
జ. 1157లో
31. లక్డీవాలా అధ్యక్షతన పేదరికంపై నిపుణుల కమిటీని ఎప్పుడు నియమించారు?
జ. 1993లో
32. భారతదేశంలో ఆర్థిక సంవత్సరం అంటే?
జ. ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు
33. పేదరికపు అంతరం అంటే?
జ. పేదరికపు అంతరం = (దారిద్ర్యరేఖ - బిపిఎల్ ప్రజల సగటు ఆదాయం)/ దారిద్ర్య రేఖ
34. పేదరిక అంతరంను శాతంలో వ్యక్తపరిస్తే......... వస్తుంది.
జ. పేదరిక అంతరం సూచీ




**చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని తరిమివేయును అన్నది ఎవరు?**

35. అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఎప్పటినుండి ఇస్తున్నారు?
జ. 1969 నుండి
36. ట్రికిల్ డౌన్ సిద్ధాంతమును ఎప్పుడు ప్రతిపాదించారు?
జ. 1970
37. వేతన ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చిన వారు?
జ. నీలకంఠ రాత్
38. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎప్పుడు ప్రారంభించారు?
జ. 2009 అక్టోబరు 2
39. పట్టణ ప్రాంత సౌకర్యాలను గ్రామాలలో కల్పించడాన్ని ఏమంటారు?
జ. రూర్బన్ మిషన్
40. 2022 నాటికి పట్టణాల్లో పేదలందరికీ ఇంటి నిర్మాణానికి ఉద్దేశించినది?
జ. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
41. జాతీయ సామాజిక సహాయక పథకం ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1995
42. ప్రధానమంత్రి జనధన్ యోజన పథకం ఎప్పటినుండి అమలులోకి వచ్చింది?
జ. 2014 ఆగష్టు 28
43. విద్యార్థులకు వక్తృత్వం, నటన వంటి విద్యేతర అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా 'విద్యాంజలి పథకాన్ని' ఎప్పుడు ప్రారంభించారు?
జ. 2016 జూన్ 16న
44. ఉత్పత్తి కార్యకలాపాలను ఒక కేంద్ర అధికార సంస్థ నడుపుటయే ప్రణాళిక అన్నది?
జ. హేయక్
45. జాతీయ అభివృద్ధి మండలి ఎప్పుడు ఏర్పడింది?
జ. 1952 ఆగష్టు 6
46. మనదేశంలో వార్షిక ప్రణాళికల కాలం ఎప్పుడెప్పుడు?
జ. 1966-69 మరియు 1990-92
47. సూచనాత్మక స్వభావం కలిగిన ప్రణాళిక ఏది?
జ. 8వ ప్రణాళిక
48. తొలిసారిగా రూపాయి మూల్య విహీనీకరణ జరిగింది ఎప్పుడు?
జ. 1949లో
49. పేదరికపు ప్రణాళికగా పిలువబడేది ఏది?
జ. 5వ ప్రణాళిక
50. శివరామన్ కమిటి సిఫార్సులపై నాబార్డ్ ఎప్పుడు ఏర్పడినది?
జ. 1982లో
51. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై యుఎస్‌ఏ టెన్నిస్ వ్యాలీ అథారిటీని ఎప్పుడు ప్రారంభించినది?
జ. 1933
52. గాడ్గిల్ ఫార్ములాను ఎప్పటినుండి అనుసరించారు?
జ. 1969
53. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో జిడిపిలో వ్యవసాయం వాటా ఎంత?
జ. 2%
54. అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1966
55. 8వ ప్రణాళికలో గరిష్ఠ వ్యవసాయ వృద్ధి ఎంత?
జ. 4.8%
56. 2010-11నాటికి భారతదేశంలో సగటు కమతం ఎంత?
జ. 1.15 హెక్టార్లు
57. ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
జ. 1975 జనవరి 1న
58. 3వ ప్రణాళిక ముసాయిదాను రూపొందించినది?
జ. అశోక్ మెహతా
59. గంగా కళ్యాణ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1997-98
60. సామాజిక అభివృద్ధి పథకం ఎప్పుడు స్థాపించారు?
జ. 1952
61. భారతదేశంలో ప్రణాళికా విరామం ఎప్పుడెప్పుడు జరిగింది?
జ. 1966-69, 1990-92
62. 1950-51లో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత?
జ. 50.8 మిలియన్ టన్నులు
63. లీడ్ బ్యాంక్ పథకంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1969లో
64. సమగ్ర పంటల భీమా పథకంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1985లో
65. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ఎవరి అధ్యక్షతన ఆమోదించబడినది?
జ. నరేంద్రమోడీ
66. వ్యవసాయ ఉత్పత్తుల (గ్రేడింగ్ మార్కెటింగ్) చట్టంను ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1937
67. ప్రామాణిక కొలతల చట్టమును ఎప్పుడు ప్రారంభించారు?
జ. 1939
68. భారత ప్రభుత్వం వ్యవసాయ గణాంకాలను మొదటిసారిగా ఎప్పుడు నిర్వచించింది?
జ. 1970-71లో
69. బ్రిటన్ ఉడ్స్ అంటే?
జ. ఐఎమ్ఎఫ్, ఐబిఆర్‌డి



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu

### రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com) కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

# ప్రభుత్వ దౌర్జన్యాలపై శంఖారావం



**ప్రభుత్వ దౌర్జన్యాలపై శంఖారావం**

**రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేందుకే లోకేష్ శంఖారావం**

**సూపర్ సిక్స్ వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని**

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

జగన్ ప్రభుత్వ దౌర్జన్యాల పై పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పూరిస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే 'శంఖారావం'అన్నారు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజక వర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియ జేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజక వర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందన్నారు. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. శంఖారావం ద్వారా "బాబు హామీ-భవిష్యత్తుకు హామీ" కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువ వుతారన్నారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించారన్నారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారన్నారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు . జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టో అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ పై తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు.

## ఈనెల 10 ,11 తేదీల్లో "కొండవీడు కోట ఉత్సవాలు



-రూ. 4,000కుహెలికాప్టర్ సౌకర్యం
-రూ. 2,000కు పారా మోటార్స్ సౌకర్యం
- రూ. 500కు హాట్ బెలూన్ ఎక్కే సౌకర్యం కల్పిస్తున్నమని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి. శివశంకర్ మీడియా సమావేశంలో తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
మాచర్ల పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు పోలేపల్లి గ్రామానికి చెందిన గౌరెడ్డి ప్రతాపరెడ్డి 2,50,000, చేమికల వెంకట సుజాత 1,00,000 మాచర్ల పట్టణానికి చెందిన కొణతం శ్రీనివాస్ 9,00,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు ఉన్నారు.

## నరసరావుపేట డిఎస్పీగా శర్మ



నరసరావుపేట మేజర్‌న్యూస్
నరసరావుపేట డిఎస్పీగా విఎస్ఎన్ శర్మ శనివారం బాధ్యత లు స్వీకరించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇంతకుముందు ఇక్కడ డిఎస్పీగా పని చేసిన మహేష్ బదిలీ అయ్యారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కొండవీటి ఉత్సవాలు



యడ్లపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన మండలంలోని చారిత్రక పర్యాటక ప్రాంతం కొండవీడు ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కొండవీడుఫెస్ట్ 2024గా నామ కరణం చేసిన ఈ ఉత్సవాలను వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డీఎఫ్ఓ ఎన్.రామ చంద్రరావు కొండవీటి చరిత్ర మూల పురుషులు వేమారెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరంబెలూన్లను ఎగురవేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండవీడు యుపి స్కూల్‌కు చెందిన విద్యార్థులు నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉత్సవాలలో ఫలపుష్ప ప్రదర్శన, సైకత శిల్పాలు, ఫోటో ఎగ్జిబిషన్, హెలికాప్టర్ రైడ్, హార్స్ రైడింగ్, బోటింగ్ తదితర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సెలవు దినాలు కావడంతో పర్యాటకులు కొండవీడు కు పోటెత్తారు. పర్యాటకులను హెలి రైడ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ శాఖలకు చెందిన స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారు. సాయంత్రం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తదితరులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను.
ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్,
నాదెండ్ల, నరసరావుపేట రూరల్,
నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ,
అచ్చంపేట, క్రోసూరు, అమరావతి,
రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624